మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

భూదాన్ పోచంపల్లి, జనవరి 1 : భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్లశేఖర్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో భూదాన్‌పోచంపల్లి మండల నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పూల బొకేలు అందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బత్తుల మాధవీ శ్రీశైలం గౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, నాయకులు కోట మల్లారెడ్డి, నోముల మాధవరెడ్డి పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్

కార్యక్రమంలో మాట్లాడుతున్న దేవేందర్

భువనగిరి సిటీ, జనవరి 1 : అలమరుల స్ఫూర్తితో అణగారిన వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు పోరాడాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ పిలుపునిచ్చారు. భీమ కోరేగావ్ శౌర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం భువనగిరిలో నిర్వహించిన సమావేశంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు సమాదళిత సంఘాల ఆధ్వర్యంలో బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రమాదం తెచ్చిపెట్టాలని చూస్తున్న వారిని ఎదుర్కొనేందుకు ప్రజా స్వామిక వాదులందరూ ఏకం కావాలన్నారు. కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అన్నం పట్ల కృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు క్యాసగాళ్ల చందు, నాయకులు కోళ్ల జహంగీర్, బీఎస్పీ నాయకులు నగేశ్, బండారు శివశంకర్, స్వామి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆహారాన్ని వృథా చేయం అని ప్రతిజ్ఞ చేస్తున్న పరిశ్రమ ఉద్యోగులు

ఆహార పదార్థాల వృథాను అరికట్టాలి

బీబీనగర్, జనవరి 1 : ఆహారాన్ని వృథా చేయవద్దని హిందుస్థాన్ పరిశ్రమ ప్లాంట్ హెడ్ వివేక్ తివారీ సూచించారు. సోమవారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గల హిండ్‌వేర్ పరిశ్రమలో కార్మికులు, స్టాఫ్ సిబ్బందితో నిర్వహించిన నూతన సంవత్సర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆహారాన్ని వృథా చేయకుండా ఆకలితో బాధపడుతున్న వారిని అందించాలని తీర్మానించారు. దేశంలో ఎంతో మంది ఆహారం లేకుండా అవస్థలు పడుతున్నారని, ఆహారాన్ని వృథా చేయకుండా అలాంటి వారికి అందించి ఇతరులకు స్ఫూర్తిగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో పరిశ్రమ జీఎం రవిశంకర్, డీజీఎంలు రామారావు, లక్ష్మీనారాయణ, పీఎస్ఆర్ మూర్తి, సుదర్శన్‌రెడ్డి, హెచ్ఆర్ క్రాంతి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే పద్మావతి

ఎమ్మెల్యే పద్మావతికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఉపాధ్యాయులు

కోదాడ టౌన్, జనవరి 1 : పిల్లల సంఖ్య తక్కువగా ఉందని పాఠశాలలను ఎత్తివేసే పరిస్థితే లేదని, ప్రతి తండాలో పాఠశాలను కొనసాగిస్తామని ఎమ్మెల్యే పద్మావతీఉత్తమ్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆమెను టీఎస్ యూటీఎఫ్ డివిజన్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల సలహాలు, సూచనలతో విద్యారంగాన్ని పటిష్టం చేస్తామన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ధనమూర్తి, మంగా, నాగేశ్వర్‌రావు, జనార్దన్, శ్రీనివాస్‌రావు, ఉపేందర్, ఆంజనేయులు, మోతీలాల్, నక్క శ్రీను, సత్తార్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మహా పడిపూజ

భువనగిరి అర్బన్, జనవరి 1: పట్టణ పరిధిలోని శబరినగర్‌లో గల అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మహా పడిపూజ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ అయిత రాములు పాల్గొన్నారు.

భువనగిరి : అయ్యప్ప ఆలయంలో మహా పడిపూజలో పాల్గొన్న భక్తులు

మత్స్యగిరి ఆలయంలో ఎమ్మెల్యే కుంభం పూజలు

వలిగొండ : మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేశ్ రాజ్, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాలనర్సింహ, వాకిటి అనంతరెడ్డి, తుమ్మల యుగంధర్‌రెడ్డి, ప్రమోద్‌కుమార్, నరేశ్‌రెడ్డి, బెలిదె నాగేశ్వర్, చిలుగూరి సత్తిరెడ్డి, పసల విజయానంద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డికి తీర్థప్రసాదం అందిస్తున్న ఆలయ అధికారులు

సాయి బృందావనంలో..

భూదాన్ పోచంపల్లి : మండలంలో దేశ్‌ముఖి సాయి బృందావనం, మార్కండేశ్వర స్వామి, లక్ష్మీ నారాయణ స్వామి, కనుముక్కుల పద్మావతీ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి బృందావనానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాయినామ స్మరణతో బృందావన క్షేత్రం మారు మోగింది. ట్రస్ట్ చైర్మన్ నారాయణ స్వామీజీ భక్తులకు అన్నప్రసాదం అందించారు.

పోలీసుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

పాల్గొన్న రాచకొండ సీపీ సుధీర్ బాబు

భూదాన్ పోచంపల్లి, జనవరి 1 : భూదాన్ పోచంపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ సుధీర్ బాబు కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేశారు. పోలీస్ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికి మొక్కను బహూకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన భూదాన్ పోచంపల్లిలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో యాదాద్రి జిల్లా డీసీపీ రాజేశ్ చంద్ర, చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య, సీఐలు యాదగిరి, మహేశ్, ఎస్ఐలు విక్రంరెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌రెడ్డి

రామన్నపేట, జనవరి1: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని సిరిపురం గ్రామంలో సంఘం సభ్యత్వ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరానికి 15వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలన్నారు. యాసంగి సీజన్ ప్రారంభం కావడంతో సాగు పెట్టుబడి కోసం రైతులు అప్పులు చేయాల్సి వస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకులు రైతులకు మళ్లీ కొత్త రుణాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పంటలకు మద్దతు ధరకు అదనంగా రూ. 5 వందల బోనస్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అంబటి సురేందర్‌రెడ్డి, బల్గూరి అంజయ్య, అంబటి మల్లారెడ్డి, బీరప్ప, కందుల యాదిరెడ్డి, కూనూరు వెంకటేశం, గణేశ్, ఉపేందర్ పాల్గొన్నారు.

నూతన సంవత్సరం.. నవ వసంతం కావాలి

- బంధాలు, అనుబంధాలకు ప్రాధాన్యమివ్వాలి
- చెడు వదిలి..మంచిని కోరుకోవాలి
- కొత్త సంవత్సరంలో సరికొత్త నిర్ణయాలతో ముందుకు..

తిరుమలగిరి, జనవరి 1 : నేను జనవరి ఫస్ట్ నుంచి మద్యం తాగను. డిసెంబర్ 31 లాస్ట్.. అని ఒకరు.. దేవుడా కొత్త సంవత్సరం మా జీవితంలో సరికొత్త మార్పు తీసుకురావాలని మరొకరు.. కొత్త సంవత్సరంలో బాగా కష్టపడి చదివి కొలువు దక్కేలా చేయాలని.. దుబారా తిరుగుడు బంద్ చేసి కుటుంబానికి ఆసరాగా మారాలి అని ఇంకొకరు.. ఇలా కొత్త సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో యువత అడుగు పెడుతున్నారు. ఎంచుకున్న రంగంలో రాణించాలని, ఉన్నత విద్యతో ఎదుగాలని ఎన్నో ఆశలు.. ఆశయాలు కళ్లెదుటే తేలియాడుతుండగా.. ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో మార్పు రావాలని కోరుకుంటున్నారు.

జనవరి ఫస్ట్‌కే ప్రాధాన్యం

తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగతోనే కొత్త సంవత్సరానికి నాంది పలికినా.. మనం ఆంగ్ల సంవత్సరంలోని జనవరి 1వ తేదీకే ప్రాధాన్యం ఇస్తుంటాం. ఏది ఏమైనా కొత్త ఏడాదిలో సరికొత్త నిర్ణయం తీసుకోవడం మంచిది. గడిచిన క్షణాలు తిరిగి రావు. గతించిన కాలాన్ని మళ్లీ పొందలేం. ఇదే రీతిలో ఖర్చయిన డబ్బు తిరిగి రాదు. జల్సాల పేరిట వృథా చేసే డబ్బు ఎందరికి ఉపయోగపడిందో ఒకసారి మననం చేసుకోవాలి. గతాన్ని మర్చి కొత్త సంవత్సరంలో సరి కొత్త నిర్ణయాలతో యువత అడుగులు ముందుకు వేస్తే సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలువొచ్చు.

క్రమశిక్షణ అలవర్చుకోవాలి..

యువత క్రమ శిక్షణతో కూడిన జీవితాన్ని కొనసాగించడంతో తల్లిదండ్రులు, పెద్దల పట్ల ఎంతో గౌరవంగా నడుచుకునేవాళ్లవుతారు. దురలవాట్లకు దూరంగా ఉండాలి. మత్తు, డ్రగ్స్, గంజాయి, పొగతాగడం లాంటి వ్యసనాలకు బానిసలు కాకూడదు. దేశ జనాభాలో 50 శాతం యువత ఉన్న ఏకైక దేశం మనదే. బాధ్యతలు తెలుసుకొని యువత ముందుకు సాగితే నూతన సంవత్సరం నవ వసంతం అవుతుంది.

మంచిని అలవర్చుకోవాలి

యువత చేడును వీడి మంచిని అలవర్చుకోవాలి. తోటి వారికి చేతనైన సాయం చేయాలనే ఆలోచన పెంచుకోవాలి. ఆపదలో ఉన్న వారితో ఆప్తులుగా మెలగాలి. కుటుంబ సంప్రదాయాలను గౌరవించాలి. కొత్త సంవత్సరంలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాలి. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలి. ఇదే సందర్భంగా అవయవ దానంపై అవగాహన కల్పించాలి. మానవ సేవయే.. మాధవ సేవ అనే విషయాన్ని చాటి చెప్పాలి.

అనుబంధాలకు ప్రాధాన్యమివ్వాలి

మనిషి జీవితంలో బంధాలు అనుబంధాలు పెంచుకునేవారు సమాజంలో ఎప్పుడూ ఒంటిరి వారు కాదు. చెడు దారిలో వెళ్లి వీటిని తెంచుకుంటే ఒంటరిగా మిగిలిపోతారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం యువత పాటుపడాలి. విలువలతో కూడిన చదువులకు ప్రాధాన్యమివ్వాలి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 1,500 వివిధ యువజన సంఘాలు ఉన్నాయి. అందరూ క్రియాశీలకంగా పనిచేసి కొత్త ఆలోచనలతో సమాజ మార్పు కోసం, బాగు కోసం పనిచేయాలి.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

ప్రపంచమంతా పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులేస్తున్నది. మనిషితో పర్యావరణానికి కీడు పెరుగుతున్నది. అరుదైన పక్షిజాతులు కనుమరుగవుతున్నాయి. పచ్చనం లోపిస్తున్నది. పర్యావరణ పరిరక్షణకు నూతన సంవత్సర ఆరంభాన్ని సదవకాశంగా యువత మలచుకోవాలి. విస్తృతంగా మొక్కలు పెంచే కార్యక్రమాలు చేపట్టాలి. ప్లాస్టిక్ నిర్మూలనకు, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. రాబోవు తరానికి స్వచ్ఛమైన వాతావరణం అందించటం అందరి బాధ్యతగా గుర్తించుకోవాలి.